
# కథావేదిక

**మంచి కథల్ని మళ్ళీ మళ్ళీ చదువుకోవడం కోసం కథలన్నింటినీ ఒకే గుత్తిగా అందిస్తున్నాం.**

రాత్రి తొమ్మిది గంటలైంది. రాజారావు రోజూలాగే కాంపౌండు బయట కారాపి దిగి లాక్ చేసి గేటుతీసి లోపలికి అడుగుపెట్టాడు. బయట లైటు వెలగడంలేదు. బహుళపక్షం కావడంతో బాగా చీకటిగా ఉంది.

'ఈ తల్లీకూతుళ్లకు టీవీ పిచ్చి బాగా ముదిరిపోయింది. కాంపౌండులో లైటు వెయ్యడం కూడ మర్చిపోయి సీరియల్ చూడటంలో మునిగిపోయినట్లున్నారు. కేబుల్ కనెక్షను కట్ చేయించిపారేస్తేతప్ప వీళ్లకు బుద్ధి వచ్చేలాగ లేదు' అని విసుక్కుంటూ రెండడుగులు వేసేసరికి రాయితగిలింది. తూలి పడబోయి నిలద్రొక్కుకున్నాడు.

ఇంటి మెట్లు ఎక్కేవరకు రాళ్లు, చెట్ల కొమ్మలు కాళ్లకు అడ్డం వస్తూనే ఉన్నాయి. మొన్న వచ్చినప్పుడు పండగ చందా ఇచ్చేదిలేదని గట్టిగా చెప్పినందుకు కోపం తెచ్చుకున్న రౌడీమూకలు వీటిని కాంపౌండులో పడేసినట్లున్నారు. దండుతనంతో డబ్బు దండుకొనే రౌడీలకు, సోమరిపోతులకు పైసా కూడ ఇవ్వకూడదు. ఏం చేస్తారో చూస్తాను అని తిట్టుకుంటూ వెళ్లి బెల్‌నొక్కాడు. "కాంపౌండులో చెత్తచెదారం అంతా ఎవరు పడేశారు? పండగ చందాకోసం వచ్చిన గుంపేనా?" లోపలికి



## ఉపాయం

**జి. సరస్వతి**

## తప్పుడు మాటలు



"నిన్ను ఏం చెప్పావు? బాగా చదువుతానన లేదూ! ఇలా తప్పుడు మాటలు చెప్పేవాళ్ళు భవిష్యత్తులో ఏమవు తారో తెలుసా?" బెదిరించాలని చూసాడు మంత్రి.

"చాల్లే ఊరుకోండి. వాడు కూడా మీలా రాజకీయ నాయకుడు అవుతాడులెండి" సర్ది చెప్పింది మంత్రిగారి భార్య.

## ఎడారి

"సార్! అనంతపురం జిల్లా రాన్రానూ ఎడారిగా మారిపోతూ వుంది. ఆ జిల్లాకు ప్రత్యేకంగా ఫండ్స్ మంజూరు చేస్తే బాగుంటుంది" సలహా ఇచ్చాడు పి.ఎ.

"ఎడారి అయితే మంచిదేగదయ్యా! పెట్రోలు పడుతుంది. ఖర్జూరాలు కాస్తాయి. అన్నీ ఎక్స్‌పోర్ట్ చేస్తే దండిగా ఫారిన్ కరెన్సీ వస్తుందిగా!" అన్నాడు మంత్రి.


## ఏదో ఒకటి

"వీరయ్యా! కాశీకి వెలితే ఏదో ఒకటి వదలాలంటారు. ఇంతకూ నీవేది వదిలి వచ్చావు?" అడిగాడు పేరయ్య.

"సారాయి"

"అయితే ఇక త్రాగవన్నమాట!"

"ఎందుకు త్రాగనూ? సారాయి వదిలానుగానీ బ్రాందీ, బీరులాంటివి వదుల్తానన్నానా?"



– కలవకుంట్ల గురునాథపిళ్లై





అడుగుపెడుతూనే కూతురు సుధని అడిగాడు. బిక్కచచ్చిపోయినట్లు కూర్చున్న అతని భార్య పార్వతి బావురుమంది.

"నువ్వు వచ్చేముందే గూండాలు ట్రక్కులో వచ్చి వాటిని పడేశారు నాన్నా! నాలుగురోజుల్లో ఇల్లు ఖాళీచేసి వెళ్లకపోతే సామాను ధ్వంసం చేస్తామని బెదిరించి వెళ్లారు." అంది సుధ.

"అయితే ఇది ఇంటి ఓనరు రామ్మూర్తి చేయిం చాడన్న మాట. గూండాలను పంపిస్తే భయపడి పోయి ఖాళీ చేస్తానని ధీమా పడుతున్నాడు కాబోలు! గూండాలను పంపినందుకు గుణపాఠం చెప్పకుండా వదలను", దూకుడుగా అంటూ రామ్మూర్తి నంబరు డయల్ చేశాడు.

* * *

"హలో! రామ్మూర్తి హియర్!"

"రాజారావుని మాట్లాడుతున్నాను. నువ్వు పెద్ద మనిషివని అనుకున్నాను కాని గూండాలతో కుమ్మక్కయే చౌకబారు స్థితికి దిగజారుతావనుకో లేదు", అన్నాడు.

"నీ దృష్టిలో నేను చేసింది చౌకబారు పని కావచ్చు. కాని చౌకలో అయిన పని మాత్రం కాదు. చాల ఖరీదైందే. బోలెడంత డబ్బు గుమ్మ రించనిదే గూండాలు పలకరు కదా!"

"అబ్బో! మాటలు విరిచి కొత్త అర్థాలు తీసి మాట్లాడుతున్నావే. గూండాలను పంపించినంత మాత్రాన బెదిరిపోయి ఇల్లు ఖాళీ చేస్తానని అను కోకు. నేను గుండెలు తీసిన బంటుని. తెలుసా?"

"ఆ సంగతి తెలియక నీకు ఇల్లు అద్దెకిచ్చినం దుకు నన్ను నానా అగచాట్లకు గురిచేశావు. రెంటు కంట్రోలు క్రిందకు వచ్చిందంటూ ఇన్నేళ్లుగా అద్దె ఒక్క రూపాయి కూడా పెంచనివ్వకుండా అడ్డుప డ్డావు. ఇంటి పన్ను బాగా పెంచేశారంటూ ఏ ఏడాది కూడ ఆర్నెల్ల అద్దెయినా సరిగా పంపించ లేదు. అంతటితో ఆగకుండా మంచినీళ్ల కుళా యికి డిపాజిట్టు కట్టాలని, వైరింగు మార్చాలని, మోటారు పాడైపోయిందని క్రొత్త మోటారు పెట్టా లని పదే పదే ఫోను చేస్తూ ఉంటే నమ్మి వేలకి వేలు పంపిం చేను. ఏ ఒక్కపనీ చేయించకపోగా, నీకు టైము లేక వచ్చిన వాళ్లకు పురమాయించి డబ్బిస్తే మోసం చేసేరని, ఇచ్చి నట్లు బుజువు లేక పోవడంవల్ల డబ్బు తిరిగి రాబట్టుకొనే అవకాశం కూడ లేదని కూల్‌గా చెప్పేవు. ఉసూరుమని ఊరుకున్నాను. చిన్నరి పేరు కాని, వెల్లలు వేయించటం కాని చెయ్య కుండా ఇంటిని శిథిలావస్థకు తెచ్చేవు."

"ఇంటిని శిథిలావస్థకు నేనే తెచ్చాను కనుక నేనే బాగుచేసుకుంటానులే. నువ్వు నాకు డబ్బు కూడ ఇవ్వనవసరంలేదు."

"అంటే ఏమిటి నీ ఉద్దేశం? ఇప్పుడు కూడ ఇంట్లోంచి కదలవా?" నీరసంగా ధ్వనించింది రామ్మూర్తి గొంతు.

"ఇప్పుడే కాదు, ఎప్పటికీ ఇంట్లోంచి కదలను. గూండాలను జైలుకు పంపిస్తాను. నీ మీద కేసు పెడతాను. నీకు దిక్కున్నచోట చెప్పుకో." అంటూ ఫోను పెట్టేసి స్నానం చెయ్యటానికి వెళ్లి పోయాడు రాజారావు.

మొండితనం, పేచీకోరుతనం, పెడసరితనం రాజారావుకు పుట్టుకతో వచ్చిన గుణాలు. చదువులో బాగా రాణిస్తూ ఉండటంతో తల్లిదండ్రులు తన్ని పల్లెత్తుమాట అనకుండా పెంచుకొచ్చారు. అతని దూకుడు బారినపడిన వాళ్లు వచ్చి అతన్ని అదుపులో పెట్టమని చెప్పినా వినేవారు కాదు. పైగా తమ బిడ్డ బాగా చదువుతున్నాడని అసూయపడి నేరాలు చెప్తున్నారని విరుచుకుపడేవారు. బొత్తిగా అదుపు లేకపోవటంతో తోటివారితో, ప్రయాణాల్లో, రెస్టారెంటులో గొడవ పెట్టుకోవటం, మొండిగా వాదించటం రాజారావుకు నిత్యకృత్యాలైనాయి. చదువు పూర్తయిన తరువాత డైరెక్టుగా ఆఫీసరు పోస్టు తెచ్చుకున్న రాజారావు స్టాఫ్‌ని కూడా గడగడలాడించేవాడు. పెళ్లయిన తరువాత అత్తవారింటికి వెళ్లినప్పుడు, బంధువుల ఇళ్లలో ఫంక్షన్లకు వెళ్లినప్పుడు ఏర్పాట్లు సరిగా చేయటం చేతకానివాళ్లని, మర్యాదలు సరిగా లేవని యాగీ చేస్తూ ఉండేవాడు. అతని భార్య పార్వతికి తల కొట్టేసినట్లుండేది. నలుగుర్లోకి వెళ్లినప్పుడు సర్దుకుపోవాలని నచ్చజెప్పటానికి ఎప్పుడు ప్రయత్నించినా రాజారావు కోపంతో మండిపడి నోరు మూయించేవాడు. క్రమంగా పార్వతికి నలుగుర్లోకి వెళ్లి సరదాగా గడపాలనే ఉత్సాహం తగ్గిపోయింది. రాజారావు నోటి దురుసుతనం వలన అయినవాళ్లలోకాని, తెలిసిన వాళ్లలో కాని ఆత్మీయులంటూ లేకుండాపో యారు. అందరూ చాలా ముక్తసరిగా ఉండేవారు. ఆ విషయాన్ని రాజారావు ఏనాడూ పట్టించుకో లేదు కాని పార్వతి మాత్రం లోలోపల చాలా బాధ పడుతూ ఉండేది.

రాజారావు పేచీకోరని, హోదాకి తగిన హుందా తనం కాని, మంచీ మర్యాదా కాని లేనివాడని తెలి యని రామ్మూర్తి క్రొత్తగా కట్టుకున్న ఇంటిని అతనికి అద్దెకిచ్చి ఉద్యోగరీత్యా దూరప్రాంతానికి వెళ్

పోయాడు. అప్పటినించి రామ్మూర్తిని నానా అగచాట్లు పెట్టడమే పనిగా పెట్టుకున్న రాజారావు, మంచి సెంటరులో ఉన్న ఆ ఇంటిని స్వంతం చేసుకోవాలనే ఆలోచన కూడ చేయసాగేడు. ఊళ్లో పలుకుబడికాని పరిచయస్థులు కాని లేని రామ్మూర్తి తనను ఎదుర్కోలేక ఇంటిని అమ్మకానికి పెట్టేలాగ చేసి, వచ్చిన బేరాలను చెడగొట్టి కొన్ని లక్షలు ఖరీదు చేసే ఆ ఇంటిని కొన్నివేలకే స్వంతం చేసుకోవాలని అనుకున్నాడు.

రామ్మూర్తి రిటైరై ఊళ్ళోకి వచ్చి రెండేళ్లయింది. ఇంటిని ఖాళీ చెయ్యమని ఎన్నిసార్లు చెప్పినా వినిపించుకోకుండా 'మొండివాడు రాజు కంటె బలవంతుడు' అన్న రీతిగా ప్రవర్తిస్తూ ఇంట్లోంచి కదల్లేదు రాజారావు. గత్యంతరం లేక గూండాలను పంపించాడు రామ్మూర్తి.

* * *

రాజారావు స్నానం, భోజనం ముగించి హాల్లోకి వచ్చి టీవీ ఆన్ చేశాడు. అంతలోనే గేటు తీసుకొని ఎవరో వస్తున్నట్లు శబ్దమైంది. మరుక్షణం చెవులు చిల్లులు పడేటట్లు డోర్ బెల్ అదేపనిగా మ్రోగింది. పార్వతి, సుధ భయంతో బిగుసుకుపోయారు. రాజారావు కిటికీ తలుపుతీసి, 'ఎవరూ?' అని అరిచాడు.

"రామ్మూర్తి మనుష్యులం. నీతో మాట్లాడటానికి వచ్చాము", ఒక గొంతు బొంగురుగా పలికింది.

"అలాగా! నేను మీకోసమే చూస్తున్నాను" అన్నాడు రాజారావు తలుపు కొద్దిగా తెరిచి.

"ఏమిటీ? నువ్వు మాకోసం చూస్తున్నావా? మాపేరు వింటేనే జనం భయంతో పారిపోతారు కదా! అలాంటిది నువ్వు మాకోసం చూస్తున్నావంటే రామ్మూర్తి చెప్పినట్లు గుండెలు తీసిన బంటువే! ఇంతకీ ఏమిటి సంగతి?" అని అడిగాడొకడు.

"రామ్మూర్తి ఇస్తానన్న డబ్బుకంటె కొంచెం ఎక్కువ ఇస్తాను. వెనక్కిపోండి" అన్నాడు రాజారావు.

"చూడు రాజారావ్! మేము ఎంత గూండాలమైనా మాకూ నీతి ఉంది. డబ్బుకోసం నమ్మకద్రోహం చెయ్యం" అన్నారు ముక్తకంఠంతో.

"అంటే! పురుషులందు పుణ్యపురుషులు వేరయా' అన్నట్లు గూండాలలో మంచి గూండాలన్నమాట మీరు. మీకు జైల్లో సన్మానం ఏర్పాటు చేయిస్తాను" అన్నాడు రాజారావు వెటకారంగా నవ్వుతూ. అతనలా అనగానే వాళ్లు లారీ లోంచి రాళ్లు గుమ్మరించినట్లు నవ్వేరు.

"మమ్మల్ని జైలుకు పంపిస్తే నీకు ఎదురుండదని సంబరపడిపోకు రాజారావ్. మా గ్యాంగు నలభై మంది ఉన్నారు. మమ్మల్ని నువ్వు జైల్లో పెట్టించావని తెలిస్తే వాళ్లేం చేస్తారో తెలుసా?"

"హఠాత్తుగా వెన్నులో చలి పుట్టింది రాజారావుకు.

"నీ కూతుర్ని ఆఫీసు నుండి ఇంటికి రాకుండా చేస్తారు. హాస్టల్లో ఉండి చదువుకుంటున్న నీ కొడుకుని మాయం చేస్తారు. నీ సామాను బైటకు విసిరేసి ధ్వంసం చేస్తారు. అంతే!"

రాజారావు స్థాణువయ్యాడు. ఆ మాటలు వింటూనే పార్వతి భోరున ఏడుస్తూ వచ్చి గూండాల ఎదురుగా నిలబడి చేతులు జోడించింది.

"మా పిల్లల్ని ఏం చెయ్యకండన్నా! మీ కాళ్లకు మ్రొక్కుతానన్నా", అంది దుఃఖంతో, భయంతో పూడుకుపోతున్న గొంతుతో.

"మీ పిల్లలకు హాని జరగకుండా ఉండాలంటే నువ్వు మ్రొక్కవలసింది మా కాళ్లకు కాదమ్మా! నీ మొగుడు కాళ్లకు. ఆ పని చేసి ఇల్లు ఖాళీ చేయించు. పోలీసులు, కేసులు అంటే మర్యాదదక్కదు. జాగ్రత్త" అని హెచ్చరించి బైటకు నడిచారు.


* * *

"ఎన్నో ఏళ్లుగా అలవాటు పడిపోయిన ఇల్లు కదా అని కొనేద్దామనుకుంటే కథ అడ్డం తిరిగింది" షాక్ నించి తేరుకున్న తరువాత అన్నాడు రాజారావు.

"బుద్ధి పెడదారి పట్టడం వల్లే కథ అడ్డం తిరిగింది" అంది పార్వతి కళ్లు తుడుచుకుంటూ.

"ఏమిటే పేలుతున్నావు? అక్కడికి ఈ ఇల్లు నాకొక్కడికే ఇష్టమైనట్లు నీకు లేనట్లు. నేనేదో కాని పనికి పూనుకున్నట్లు మాట్లాడుతున్నావే! ఇలాంటి ఇల్లు మనకి ఉంటే బాగుంటుందని నువ్వు ఎన్నోసార్లు అనలేదూ?" అని గద్దించాడు. ఎప్పటిలాగా పార్వతి అతని గద్దింపునకు భయపడలేదు.

"ఇలాంటి ఇల్లుంటే బాగుంటుందన్నాను కాని ఈ ఇంటినే స్వంతం చేసుకుందామనలేదే! గృహప్రవేశానికి కట్టిన మామిడి తోరణాలు వాడక ముందే స్వంత ఇల్లులాగ జాగ్రత్తగా చూసుకోమని అద్దెకిచ్చి వెళ్లిన రామ్మూర్తిగారిని, మనకి క్షేమం కాదని చెప్తున్నా వినకుండా ఎన్నో కష్టనష్టాలకు గురిచేశారు. ఏళ్ల తరబడి అద్దె ఇళ్లలో మగ్గి రిటైరై స్వంత



## కుక్కల పోటీలు


ఇటీవల జెర్సీ దీవిలో కుక్కల పాటల పోటీ నిర్వహించారు. 'డాగీ డాన్స్' పేరుతో జరిగిన ఈ పోటీలకు యూరప్ దేశాల నుండి కూడా హాజరయ్యారు. ఈ పోటీకి అనేక రకాల జాతి కుక్కలు వచ్చాయి. వివిధ వాయిద్యాల మధ్య కుక్కలు పాటలు పాడి, డాన్సులు చేసి అందర్నీ ఆశ్చర్యపరిచాయి. ఈ ప్రదర్శనకు వీటికి శిక్షణ ఇచ్చిన కొరియోగ్రాఫర్స్ కూడా హాజరయ్యారు.


## కాసు కోసం కళలు

మనకున్న టాలెంట్‌ను మనలోనే దాచేసుకుంటే అది అలాగే ఉండిపోతుంది. ఏమాత్రం లాభం ఉండదు. పైగా ఆదాయం కూడా ఏమీ వుండదు. ఈ సూత్రాన్ని నమ్ముకున్న కేంబ్రిడ్జి యూనివర్శిటీలోని స్టీవెన్ అనే వ్యక్తి సంగీతంలో పరిజ్ఞానం సంపాదించి దాని ద్వారా డబ్బు సంపాదించాలనే ఉద్దేశ్యంతో సంగీతం క్లాసులు నిర్వహించి చాలామందికి సంగీతం నేర్పించి అత్యధిక ఆదాయాన్ని సంపాదిస్తున్నాడుట. 'నాలో వున్న ఈ కళని కాసు కోసం ఉపయోగించుకుంటున్నాను' అని చెప్పాడు. షోల ద్వారా అనేకమందిని ఆకట్టుకుని వాణిజ్యపరంగా కూడా లాభాలు గడించాలని అనుకుంటున్నాడుట.



– ప్రియ





## పద్మశ్రీ

అందాల తార దియామీర్జా వెరైటీ చిత్రంలో నటించనుంది. మహేష్ మంజ్రేకర్ కొత్త చిత్రంలో ఆమె పద్మశ్రీ పాత్రని పోషిస్తోంది. 'పద్మశ్రీ లాలూ ప్రసాద్ యాదవ్' అని పేరు పెట్టిన ఈ చిత్రంలో దియామీర్జా రబ్రీదేవి పాత్రని పోషిస్తోందంటూ రూమర్లు వచ్చినా చివరి నిముషంలో ఆ పాత్ర కాస్త పద్మశ్రీగా మారిపోయింది. ఈమేరకు మహేష్ వివిధ విషయాలపై అవగాహన కోసం ఒరిజినల్ లాలూని కలుసుకున్నాడు. కాగా సునీల్ శెట్టి లాలూ పాత్రలో నటిస్తుండగా, మహేష్ మంజ్రేకర్ యాదవ్‌గా ఇమిడిపోతున్నాడు. ఇక ప్రసాద్ పాత్రధారి కోసం వేట కొనసాగుతోంది. ఈ సినిమాతో దియా స్టారే మారిపోతుందంటున్నారు.

ఇంట్లో సేదదీరుదామని కొండంత ఆశతో వచ్చిన పెద్దమనిషికి మర్యాదగా ఇంటిని అప్పజెప్పడం పోయి పెర్మనెంటుగా సెటిలైపోదామనుకున్నారా? ఒకరి కష్టార్జితమైన ఆస్తిని బలవంతంగా స్వంతం చేసుకుందామనే ఆలోచన చాల నీచమైనదండీ! అందువల్లే మనకు ఎన్నో ఏళ్లు నీడనిచ్చిన ఇంట్లోనే మనకు రక్షణ లేకుండా పోయిందండీ'' అంటూ భర్తను దులిపేసింది పార్వతి.


పెళ్లయినప్పటినించి రాజారావు దూకుడువలన ఆమె అనుభవించిన మానసికక్షోభ బయటపడిన తరువాత ఆమెలోని ఆవేశం చప్పున చల్లారిపోయింది. కన్నీరు కారుస్తూ సోఫాలో వెనక్కువాలిపోయింది.

రాజారావు నోరు మెదపలేకపోయాడు. ఎన్నోసార్లు తన మొండితనానికి, పెడసరితనానికి బ్రేకు వెయ్యడానికి ప్రయత్నించి, తను కళ్లెర్రజేసి కసురుకోగానే చిన్నబుచ్చుకొని మిన్నకుండిపోయే పార్వతి మొదటిసారిగా భద్రకాళిలా విరుచుకుపడటం జరగబోయే కీడుకు సూచనేమో అనిపించి గడగడ లాడిపోయాడు. ఇంత భయంకరమైన బెదిరింపులు వచ్చిన తరువాత కూడ తను మొండిగా ఇక్కడే ఉంటే ఇచ్చిన గడువులోపల ఇంటిని ఖాళీ చెయ్యలేదని, తను పోలీసు రిపోర్టు ఇవ్వకపోయినా తనపై కత్తిగట్టి పిల్లలకు హాని తలపెడతారేమో! ఇంటిని చవగ్గా కొట్టేద్దామన్న తన దురాలోచనకు, మొండితనానికి పిల్లలు బలైపోయాక నెత్తీనోరూ బాదుకున్నా ప్రయోజనం ఉండదు. అందుకే వెంటనే ఇంటిని ఖాళీ చేసి వెళ్లిపోవాలి!

రాజారావు లేచివెళ్లి పార్వతి ప్రక్కన కూర్చుని భుజాల చుట్టూ చేయివేసి దగ్గరకు తీసుకున్నాడు.

"మన పిల్లలకు కీడు జరగనివ్వను పార్వతీ! రేపే మనం ఇల్లు ఖాళీ చేసేద్దాం. సరేనా!'' అన్నాడు అనునయంగా.

మొదటిసారిగా భర్త గొంతులో ధ్వనించిన ఆర్ద్రత, సౌమ్యత పార్వతి గుండెని తాకి కళ్లను వర్షింపజేశాయి.




* * *

"రాజారావు చేత ఇల్లు ఖాళీ చేయించటానికి గూండాలను పంపించావుట కదా బావా!'' అన్నాడు వెంకట్రావు బావ రామ్మూర్తితో.

రాజారావు శిథిలావస్థకు తెచ్చిన ఇంటిని బాగుచేయించి, వెల్లలు వేయించి పాలు పొంగించుకొని, సత్యనారాయణ వ్రతం చేసుకున్నారు రామ్మూర్తి దంపతులు. ఫంక్షనుకు ఇద్దరు కూతుళ్లు, అల్లుళ్లు, పిల్లలు, దగ్గరి బంధువులు వచ్చి సెలవులు లేని కారణంగా మరునాడే వెళ్లిపోయారు. అందరూ ఒకేసారి వెళ్లిపోతే ఇల్లు బోత్తిగా బోసిపోతుందని ఉండమని బ్రతిమాలితే కమల తమ్ముడు వెంకట్రావు, భార్య రుక్మిణి మరొక రెండు రోజులు ఆగేరు. వాళ్లు ఆరోజు సాయంత్రం ట్రెయినుకే బయలుదేరుతున్నారు. మధ్యాహ్నం నలుగురూ కూర్చొని తీరిగ్గా కబుర్లు చెప్పుకుంటున్నప్పుడు వెంకట్రావు గూండాల సంగతి ఎత్తాడు.

"అవునోయ్'' అన్నాడు రామ్మూర్తి.

"ఇన్నాళ్లూ ఇంటిపనలతో, ఫంక్షను ఏర్పాట్లతో బిజీగా ఉండిపోవటం వల్ల గూండాల సంగతి పట్టించుకోలేదుట కాని ఇప్పుడు గుర్తుకొచ్చి తెగ భయపడిపోతూంది అక్క'' అన్నాడు వెంకట్రావు.

"భయం దేనికి?'' అని ప్రశ్నించాడు రామ్మూర్తి.

"భయం దేనికంటావేమిటి బావా? గూండాలతో కనెక్షను ఎంత ప్రమాదకరమైందో నీకు తెలియదా?'' ఎదురు ప్రశ్నించాడు వెంకట్రావు.

"తెలుసనుకో. కాని రాజారావు చేత ఇల్లు ఖాళీ చేయించడంతోనే వాళ్లతో కనెక్షను కట్టయిపోయిందే.'' అన్నాడు రామ్మూర్తి.

"కనెక్షను కట్టయిపోయిందని మీరనుకుంటున్నారు కాని వాళ్లు కంటిన్యూ చేస్తారని నాకనుమానంగా ఉందండీ! మనకి దన్నూ దాపూ లేవని వాళ్లకి తెలిసిపోయింది కనుక అడపాదడపా వచ్చి డబ్బుకోసం పీడించవచ్చు. ఇవ్వలేమంటే దౌర్జన్యానికి దిగవచ్చు. ఈ ప్రమాదం మనకే పరిమితమైంది కాదు. రాజారావు వివరాలన్నీ తెలుసుకున్నారు కనుక వాళ్ల కుటుంబాన్నీ వెంటాడి వేధించవచ్చు. రాజారావు మనని ఎన్నో ఇబ్బందులు పెట్టినందుకు అతని మీద కోపం ఉన్నా అతని కుటుంబానికి హాని జరగాలని కోరుకునే దుర్మార్గులం కాదు కదా'' అంటూ భయాందోళనల్ని వ్యక్తం చేసింది కమల.

"ఎవరికీ ఎటువంటి హాని జరగదు కాని మీరంతా నిశ్చింతగా ఉండండి'' అన్నాడు రామ్మూర్తి.

"అంత ధీమాగా ఎలా చెప్పగలుగుతున్నావు బావా?''

"ఎందుకంటే వాళ్లు నిజమైన గూండాలు కారుకనుక. నాకు ఇంటిని దక్కించడం కోసం గూండాల లాగ యాక్టు చేసిన డ్రామా యాక్టర్లు కనుక'' అన్నాడు రామ్మూర్తి నవ్వుతూ. అతను చెప్పిన నిజాన్ని విని నివ్వెరపోయారు ముగ్గురూ.

"డ్రామా యాక్టర్లా? వాళ్లు నీకెలా తెలుసు

బావా? అసలీ ఐడియా నీకిచ్చిందెవరు?'' ఆశ్చర్యం నించి తేరుకున్న వెంకట్రావు అడిగాడు కుతూహలంతో.

"నాకీ ఐడియా ఇచ్చిన నా ఫ్రెండు కాశీపతి దగ్గర వీళ్లు పనిచేస్తున్నారు.'' అన్నాడు రామ్మూర్తి.

"కాశీపతంటే ఈమధ్య బెస్ట్ డైరెక్టరుగా అవార్డు తెచ్చుకున్నతనేనా?'' అడిగాడు వెంకట్రావు.

"అవును. కాశీపతి, నేను కాలేజీలో కలసి చదివేం. మేం చాలా క్లోజుగా ఉండేవాళ్లం. మంచి యాక్టింగు టాలెంటున్న కాశీపతి చదువుకొనే రోజుల్లోనే నాటకాల్లో వేసి ప్రైజులు తెచ్చుకున్నాడు. బాగా కలిగినవాడు కావడం వలన ఉద్యోగానికి వెళ్లకుండా స్వంతంగా డ్రామా కంపెనీ పెట్టి ఎంతోమందిని నటులుగా తీర్చిదిద్దాడు. నేను ఉద్యోగరీత్యా ఉత్తరాదికి వెళ్లిపోయిన తరువాత కాశీపతితో పూర్తిగా టచ్ పోయింది. ఇంటి పని మీద అప్పుడప్పుడు ఇక్కడికి వస్తూ ఉండేవాడిని. కాని కాశీపతి సంగతి ఎప్పుడూ గుర్తుకు రానే లేదు.

ఈమధ్య పేపర్లో అతని ఫోటో చూశాక పాత రోజులు గుర్తుకు వచ్చాయి. వెంటనే డ్రామా కంపెనీ అడ్రసు కనుక్కొని బొకే పట్టుకొని వెళ్లాను. నేను వెళ్లేసరికి రిహార్సల్స్‌తో బిజీగా ఉన్నాడతను. నన్ను చూడగానే పోల్చుకొని ఆప్యాయంగా పలకరించి తన రూములోకి తీసుకొని వెళ్లాడు. బొకేను సంతోషంగా అందుకున్నాడు.

మాటల మధ్యలో నా వివరాలడిగాడు. కుటుంబ వివరాలతోబాటు రాజారావు పెడుతున్న ఇబ్బందుల గురించి కూడా క్లుప్తంగా చెప్పాను. కాశీపతి కొంచెంసేపు ఏదో ఆలోచించి రిహార్సల్స్ జరుగుతున్న రూములోకి వెళ్లి ముష్కరంగా కనబడుతున్న నలుగురు యువకుల్ని వెంటబెట్టుకొని వచ్చాడు.

వాళ్లు నాటకాల్లో విలన్ రోల్స్ వేస్తూ ఉంటారని, రాజారావు వివరాలు, ఇంటి అడ్రసు ఇస్తే గూండాల మాదిరిగా వెళ్లి బెదిరించి ఖాళీ చేసేటట్లు చూస్తారని చెప్పాడు కాశీపతి.

రాజారావుకు దూకుడెక్కువని, నాకు మేలు చెయ్యడానికి ప్రయత్నించి చిక్కుల్లో పడతారేమోననే సందేహాన్ని వ్యక్తం చేసేను. నటులు నలుగురూ నిదానస్తులని, ఎటువంటి ఘర్షణ జరగకుండా నేర్పుగా వ్యవహారం నడిపిస్తారని హామీ ఇవ్వడంతో ధైర్యం తెచ్చుకొని వాళ్లడిగిన వివరాలన్నీ చెప్పేను. వెంటనే వాళ్లు రంగంలోకి దిగి నా ఇంటిని నాకు దక్కించేరు. వాళ్లు నాకు చేసిన ఉపకారానికి కృతజ్ఞత చెప్తూ పదివేలకు చెక్కు రాసి ఇవ్వబోతే నిరాకరించేరు. తమకు ప్రతిఫలాపేక్ష లేదని, తమకు ఉద్యోగాలున్నాయని, కళామతల్లి కృపతోను, కాశీపతి అండదండలతోను బ్రతుకులు తృప్తిగా గడిచిపోతున్నాయని, తమ టాలెంటు నిజ జీవితంలో ఒక మంచి పనికి ఉపయోగపడినందుకు సంతోషంగా ఉందని చెప్పేరు.

నాకు అభ్యంతరం లేకపోతే ఆ సొమ్మును వృద్ధ కళాకారుల సహాయ నిధికి విరాళంగా ఇమ్మని చెప్పేరు. నేను సంతోషంగా ఆ చెక్కుని కాశీపతి చేతిలో పెట్టి మరోసారి కృతజ్ఞతలు చెప్పి వచ్చేశాను'' అంటూ జరిగినదంతా చెప్పాడు రామ్మూర్తి.

"మంచి ఉపాయంతో నీ ఇంటిని నీకు దక్కించి నిజమైన స్నేహితుడనిపించుకున్నాడు కాశీపతి. కాని మా అక్కకు నిజం చెప్పకుండా టెన్షన్‌లో ఎందుకు పెట్టావు బావా?'' అని అడిగాడు వెంకట్రావు.

"మీ అక్కతో మొదటే నిజం చెప్పేస్తే ఇంకేమైనా ఉందా? వెళ్లినవాళ్లు నిజమైన గూండాలనే భావిస్తుంది కనుక రాజారావు భార్య భయపడి కమలకు ఫోను చేసిందనుకో, కమల జాలిపడి నిజం చెప్పేస్తే ప్రయత్నం భగ్నమై కథ మళ్లీ మొదటికి వచ్చేస్తుంది కదా! అందుకే చెప్పలేదు'' అన్నాడు రామ్మూర్తి.

"ఇప్పటివరకు మా అక్కకు అనుమానం రాకుండా వ్యవహారం నడిపించావంటే, నువ్వు కూడ మంచి నటుడివే అనిపిస్తుంది బావా! ఆ టాలెంటు కాశీపతి స్నేహంవల్ల అబ్బి ఉంటుంది'' అన్నాడు వెంకట్రావు. అందరూ సరదాగా నవ్వుకున్నారు.

"పిల్లల బాధ్యతలు ఏనాడో తీరాయి. కాశీపతి ధర్మమా అని నీ ఇల్లు నీకు దక్కింది. కాలక్షేపం కోసం ఏదైనా వ్యాపకం పెట్టుకోండి బావా'' అన్నాడు వెంకట్రావు రామ్మూర్తితో.

"అందుకే ఇంటి బయట, కాంపౌండులోను రకరకాల మొక్కలు నాటి పెంచాలనుకుంటున్నాను. తోటపనితో నాకు, మీ అక్కకు తోచకపోవడమంటూ ఉండదు'' అన్నాడు రామ్మూర్తి.

"చాలా మంచి ఆలోచన మీ తోట మూడు పువ్వులు, ఆరు కాయలుగా వృద్ధి చెందాలని కోరుకుంటున్నాను'' అన్నాడు వెంకట్రావు.

★



## పొద్దుపోక

"ఏమిటే పంకజం! అస్తమానం మీ పక్కింటావిడతో పోట్లాడతావుట. నిజమేనా?'' అడిగింది సరస.

"మరేం చేయనే! వంట పనులంతా ఉదయం 9 గంటలకే ముగిసిపోతుంది. ఆయన ఆఫీసుకు వెళతారు. సాయంత్రం ఆయన ఆఫీసు నుండి ఇంటికి వచ్చేంతవరకూ ఎంతసేపని టీవీ చూడను. నీవే చెప్పు!'' అంది పంకజం.

## అదృష్టవంతులు

"ఐదారు సంబంధాలు వచ్చినా వద్దని నిన్ను పెళ్లాడా తెలుసా?'' అన్నాడు భర్త గొప్పగా.

"తెలుసులెండి. వాళ్లెంత అదృష్టం చేసుకున్నారో అని బాధగా వుందండీ'' అంది భార్య.

**–కలవకుంట్ల గురునాథపిళ్లై** (మదనపల్లె)

## అనుభవం

"నా దగ్గర మేకప్‌మెన్‌గా పని చేస్తానంటున్నావు. ఇంతకుముందు ఏమైనా అనుభవం వుందా?'' అడిగాడు హీరో.

"ఆ... ఉందండీ! గత ఇరవై ఏళ్లుగా తాపీ మేస్త్రీగా పని చేస్తున్నానండీ'' అన్నాడు అప్పారావు.

**– శ్రీనివాస్ వల్లాల**

(నారాయణఖేడ్)

